


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :475 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శుక్రవారం 19 డిసెంబర్ 2025

# సీఎం రేవంత్‌తో ఆర్బీఐ గవర్నర్ భేటీ...

## తెలంగాణ ఆర్థిక విధానాలపై ప్రశంసలు

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక విధానాలను ఆయన ప్రశంసించారు. ఆర్బీఐ బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిన గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంస్కరణల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఆర్బీఐ గవర్నర్‌కు వివరించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) వెల్లడించింది. ముఖ్యంగా విద్యుత్ రంగంలో చేపడుతున్న సంస్కరణలు, మూడో డిస్కం ఏర్పాటు ప్రతిపాదన, సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను సీఎం ప్రముఖంగా ప్రస్తావించారు.



ఈ సందర్భంగా, అనియంత్రిత డిపాజిట్ స్కీమ్‌ల నిషేధ (బడ్స్) చట్టాన్ని రాష్ట్రంలో నోటిఫై చేయాలని ముఖ్యమంత్రిని ఆర్బీఐ గవర్నర్ కోరారు. యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యూఎల్ఐ), ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల వద్ద క్లెయిమ్ చేయని డిపాజిట్లపై ఆర్బీఐ చేపడుతున్న ప్రచారం గురించి కూడా ఆయన వివరించారు. రాష్ట్రం మరిన్ని సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు మరోవైపు, భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా వృద్ధి చెందుతున్నందున, ద్రవ్యోల్బణం అదుపులో ఉన్నందున వడ్డీ రేట్లు చాలా కాలం పాటు తక్కువగానే ఉండే అవకాశం ఉందని బుధవారం గవర్నర్ వ్యాఖ్యానించినట్లు ఫైనాన్షియల్ టైమ్స్ (ఎఫ్‌టీ) తన కథనంలో పేర్కొంది. యూరోపియన్ యూనియన్ (ఈయూ), అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు కుదిరితే దేశ ఆర్థిక వృద్ధి ఆర్బీఐ అంచనాలను మించిపోవచ్చని ఆయన చెప్పినట్లు ఆ కథనం వెల్లడించింది. ముఖ్యంగా అమెరికాతో ఒప్పందం వల్ల వృద్ధి రేటు అర శాతం పెరిగే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు.

# 2029 ఎన్నికల్లోనూ ఇవే పునరావృతమవుతుంది

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో లేరని, అందుకే ఆయనతో ఎలాంటి ప్రయోజనం లేదని గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు ఇచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని ఆయన అన్నారు. 12 వేలకు పైగా గ్రామపంచాయతీల్లో 7,500కు పైగా కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు.



కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఒక్క ఎన్నికను కూడా గెలవలేదని ఆయన విమర్శించారు. హరీశ్ రావు నాయకత్వం మార్చాలని చూస్తున్నారని, అందుకే కేటీఆర్ ఇప్పుడు కాంగ్రెస్ గురించి ఆలోచించడం లేదని అన్నారు. స్పీకర్ నిర్ణయాలు నచ్చకపోతే కోర్టులు ఉన్నాయని, అక్కడికి వెళ్లవచ్చని సూచించారు. కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో మూడు రోజులు చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి అన్నారు.

జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని అన్నారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. 12,702 పంచాయతీలకు 7,527 చోట్ల కాంగ్రెస్, 808 చోట్ల కాంగ్రెస్ రెబల్స్ గెలుపొందారని వెల్లడించారు. 66 శాతం ఫలితాలు కాంగ్రెస్, రెబల్స్ సాధించారని అన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ ఈ ఎన్నికల్లో ఒక కూటమిగా పోటీ చేస్తే, బీఆర్ఎస్ పార్టీకి 3,511, బీజేపీకి 710 స్థానాలు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించినట్లుగా అర్థమైందని అన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగితే 87 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధిక్యం సాధించిందని అన్నారు.

ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను తాము పాటిస్తామని, ప్రతిపక్షాలకు మాత్రం ఇంకా అహంకారం తగ్గలేదని విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అందిస్తున్న సంక్షేమ పథకాలు ఈ విజయానికి కారణమని అన్నారు.

## నాంపల్లి కోర్టుకు హాజరైన

# మంత్రి సీతక్క

**-గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసు**

**-కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చాలని 2021లో ధర్నా**

**-సీతక్కతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కూడా హాజరు**



తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈరోజు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసు విచారణలో భాగంగా ఆమెతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కూడా కోర్టు ఎదుట హాజరయ్యారు.

2021లో కరోనా మహమ్మారి తీవ్రంగా ఉన్న సమయంలో, కోవిడ్ చికిత్సను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాలని డిమాండ్ చేస్తూ సీతక్క, అప్పటి ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. కరోనా రోగులకు ఉచిత అంబులెన్స్ సేవలు అందించాలని, వ్యాధితో మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం చేయాలని వారు అప్పటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయితే, లాక్‌డౌన్ నిబంధనలు అమల్లో ఉండగా ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించి, కరోనా వ్యాప్తికి కారణమవుతున్నారని ఆరోపిస్తూ అప్పటి కేసీఆర్ సర్కార్ సీతక్క, బల్మూరి వెంకట్‌పై కేసు నమోదు చేసింది. ఆ కేసుకు సంబంధించిన విచారణలో భాగంగానే ఇవాళ వారిద్దరూ న్యాయస్థానం ముందు హాజరయ్యారు

## ఆ జిల్లాల్లో నేరాలు ఎందుకు పెరిగాయి?...

# పోలీసింగ్ అంటే భయం ఉండాలి!: సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో పోలీసింగ్ అంటే నేరస్థుల్లో భయం కలగాలని, శాంతిభద్రతల విషయంలో ఏమాత్రం ఉపేక్ష వద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కొన్ని జిల్లాల్లో నేరాల సంఖ్య పెరుగుతున్న తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో జిల్లా ఎస్పీలు, కలెక్టర్లతో శాంతిభద్రతలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో క్రైమ్ రేట్ మొత్తం మీద తగ్గినా, కొన్ని జిల్లాల్లో మాత్రం ఆందోళనకరంగా పెరగడానికి గల కారణాలను క్షుణ్ణంగా విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు. "అన్నమయ్య, కోనసీమ, నెల్లూరు, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో నేరాలు ఎందుకు పెరిగాయో లోతుగా అధ్యయనం చేయాలి. కడప, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ఆస్తి సంబంధిత కేసులు ఎక్కువగా నమోదు కావడానికి కారణాలేమిటి? శాంతిభద్రతల పరిరక్షణే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. జిల్లాల మధ్య నేరాల రేటులో ఇంత వ్యత్యాసం ఉండటంపై దృష్టి సారించాలని సూచించారు. అంతకుముందు, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గతంతో పోలిస్తే రాష్ట్రవ్యాప్తంగా నేరాల రేటు 5.5 శాతం తగ్గిందని, ముఖ్యంగా మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని ఆయన వివరించారు. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గినప్పటికీ, కొన్ని జిల్లాల్లో వేర్వేరు కారణాలతో క్రైమ్ ట్రెండ్ పెరుగుతోందని తెలిపారు. ఉదాహరణకు, అన్నమయ్య జిల్లాలో వలస కూలీల కారణంగా కొన్ని నేరాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో డిటెక్షన్ రేటు 56 శాతంగా, రికవరీ రేటు 55 శాతంగా ఉందని తెలిపారు.



ఈ సందర్భంగా విజయవాడ సీపీ రాజశేఖర బాబు మాట్లాడుతూ, టెక్నాలజీ వినియోగంతో నేరాలను అదుపు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్, పశ్చిమగోదావరి సహా ఐదు జిల్లాల్లో సీసీటీవీల అనుసంధానంతో మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. నగరంలో కమ్యూనిటీ సహకారంతో 10 వేల సీసీ కెమెరాలతో డ్యాష్ బోర్డును ఏర్పాటు చేశామని, ఫేస్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకుంటున్నామని వివరించారు. అయితే, మొత్తం మీద కొన్ని జిల్లాల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, క్షేత్రస్థాయిలో పరిస్థితులను చక్కదిద్ది, ప్రజలకు భద్రతాభావం కల్పించాలని పోలీసు ఉన్నతాధికారులకు గట్టిగా సూచించారు

# కోటి సంతకాల ప్రతులను గవర్నర్ కు అందజేశాం: జగన్

రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానాన్ని వ్యతిరేకిస్తూ సేకరించిన కోటి సంతకాల ప్రతులను నేడు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించామని జగన్ వెల్లడించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తూ, రైతులను మోసం చేస్తూ, ఇప్పుడు పేదల వైద్య విద్యను కూడా దూరం చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఒక్కో కాలేజీకి ఏటా రూ.120 కోట్ల జీతాలను ప్రభుత్వమే చెల్లిస్తూ, దాని నిర్వహణను ప్రైవేటుకు అప్పగించడం భారీ కుంభకోణమని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ఈ ప్రైవేటీకరణ వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు, తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ ముఖ్య నేతలతో జగన్ సమావేశమయ్యారు. కేవలం రెండు నెలల్లో కోటి నాలుగు లక్షలకు పైగా సంతకాలు సేకరించడం చారిత్రాత్మకమని, ఇది ప్రజా ఉద్యమంగా మారిందని పార్టీ శ్రేణులను అభినందించారు. అనంతరం సంతకాల ప్రతులతో కూడిన వాహనాలను జెండా ఊపి లోక్‌భవన్‌కు పంపారు. సుమారు 40 మంది పార్టీ నాయకులతో కలిసి గవర్నర్‌ను కలిసిన జగన్, ప్రజల వ్యతిరేకతను ఆయనకు వివరించారు. ఈ ఉద్యమం ప్రజల నుంచి పుట్టిందని, పేదల హక్కులను కాపాడే వరకు కొనసాగుతుందని వైఎస్సార్‌సీపీ నేతలు స్పష్టం చేశారు.



అక్షర విజేత


# 21వ తేదీన జరిగే పోలియో చుక్కల కార్యక్రమంలో ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలి.-. డాక్టర్ గౌతమి

రేపల్లె.. పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నిజాంపట్నం మండలం కూచినపూడి ప్రాథమిక కేంద్రం వైద్యురాలు బొర్రా గౌతమి తెలిపారు. ఈ నెల 21 వ తేదీన జరగబోయే పోలియో చుక్కల కార్యక్రమంలో ...5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలను తప్పకుండా వేయించాలనీ కోరారు.రెండు చుక్కల పల్స్ పోలియో చిన్నారులకు ఎంతో కీలకమన్నారు.అంగన్వాడి లలో ,విలేజ్ హెల్త్ క్లీనింగ్ సెంటర్స్,ప్రాథమిక వైద్య శాలలు , బస్టాండు,రైల్వే స్టేషన్ ల వద్ద పోలియో చుక్కలు వేసేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఉదయం 7 గంటల నుంచే వ్యాక్సినేషన్ సిద్ధంగా ఉంటుందన్నారు.

మరో వైపు వాతావరణ మార్పుల వలన దగ్గు ,జలుబు,టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు.ఎలాంటి పరీక్షలు చేయాలన్న కూచినపూడి ప్రాథమిక వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అనారోగ్యంగా ఏ చిన్న లక్షణాలు కనిపించిన వైద్యులను సంప్రదించాలని అన్నారు.ఎప్పటికప్పుడు ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ...వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి..మందులు అందజేస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన రోగాల బారిన పడకుండా ఉండొచ్చని వైద్యురాలు గౌతమి తెలిపారు.



# పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు...

**-ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు..**

**-డాక్టర్ మామిడి సాయి గణేష్ చేతుల మీదుగా ఉచిత మెగా వైద్య శిబిరాల ప్రారంభం...**

**-జన్మదిన వేడుకలతో పాటు ఉచిత వైద్య,కంటి చికిత్స శిబిరాలు...**

పాతపట్నం

పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గౌరవ శాసనసభ్యులు మామిడి గోవిందరావు గారి ఆదేశానుసారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తనయుడు డా"మామిడి సాయి గణేష్ పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పాతపట్నం పంచాయితీ ఆఫీస్ ఆవరణలో మామిడి అప్పారావు చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఎంజీఆర్ హెల్త్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,శ్రీకాకుళం వారి సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అలాగే శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి,అవసరమైన రోగులను శాస్త్ర చికిత్స నిమిత్తం తరలించేందుకు శంకర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సును డా" మామిడి సాయి గణేష్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షుడు సైలాడ



సతీష్, మండల ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

# పిపిపి విధానంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విరమించుకోవాలి-సిపిఐ....

**-జివో నెం: 590, 107, 108లు రద్దు చేయాలి...-పి.రామచంద్రయ్య....**

పత్తికొండ డిసెంబర్..18

పత్తికొండ:పి.పి.పి., విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకోవాలని, జీవో నెంబర్ 590,107,108 లను రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ పత్తికొండ నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో స్థానిక చదువుల రామయ్య భవనం నుండి నాలుగు స్తంభాల వరకు ప్రదర్శన నిరసన ధర్నా నిర్వహించారు.

ప్రభుత్వం వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ ఆపాలని,కూటమి ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకించాలని, వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆగేంత వరకు పోరాడుతామని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు ఎం నబి రసూల్ డి రాజా సాహెబ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత వైసిపి ప్రభుత్వం 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాన్ని ప్రారంభిస్తే నేడు కూటమి ప్రభుత్వం అందులో పది ప్రభుత్వ వైద్య కళాశాలలో పిపిపి పద్ధతిలో ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఈ ప్రైవేటీకరణను సమర్థిస్తూ చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పిపిపి పద్ధతిలో వైద్య కళాశాలలను ప్రైవేటీకరిస్తే వైద్య కళాశాలలు తక్షణం నిర్మాణం జరుగుతాయని, మెడికల్ సీట్లు అందరికీ అందుబాటులోకి వస్తాయని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అబద్ధాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. యువతరం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ గత ప్రభుత్వం చేసిన తప్పుడు జీవోలను రద్దు చేస్తామని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ప్రజలందరికీ సంక్షేమాన్ని మరింతగా అమలు చేస్తామని హామీలు ఇచ్చి 18 నెలలు గడుస్తున్నా ఆ హామీల అమలకు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. చంద్రబాబు నాయుడు నిన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల అని పెద్ద బోర్డు పెట్టి ప్రైవేటీకరించిన వారి పేరు చిన్నగా పెడతామని, ప్రైవేట్ వారు పెట్టుబడులు పెట్టినప్పటికీ కాలేజీ అడ్మినిస్ట్రేషన్ అంతా ప్రభుత్వ రంగంలో ఉంటుందని చెప్పడం తాడిచెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ గడ్డి కోసమని చెప్పినట్లుగా హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంలోకి తీసుకువచ్చిన వెంటనే అవన్నీ కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోయి పేదవర్గాలకు వైద్య విద్య దూరం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నిధులు కొరత వలన మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేస్తున్నామని చెబుతున్నదంతా అబద్ధమని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల పదహారువేల కోట్ల రూపాయలు అప్పు చేసిందని ఆ సొమ్ము ఎందుకు ఖర్చు పెట్టారో ప్రజలకు తెలియజేయాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విరమించు కోవాలని లేని పక్షంలో భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆ హామీలను అమలు చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన 17 మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరిస్తూ పిపిపి విధానాన్ని తీసుకురావడం వలన ఆంధ్ర రాష్ట్రంలోని అల్పాదాయ వర్గాలకు చెందిన విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలో




ప్రైవేటుపరం చేయడం వలన దీనికి అనుసంధానంగా ఏర్పడే బోధన ఆసుపత్రులలో ప్రజలకు అందించే ఉచిత వైద్య సేవలు కూడా దక్కవని తెలిపారు.కూటమి ప్రభుత్వం కేవలం రూ.3500 కోట్లను మెడికల్ కళాశాలలకు కేటాయించలేక ప్రైవేటు వారికి దారాదత్తం చేయడం దారుణమని విమర్శించారు. తక్షణమే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రైవేటీకరణ విధానాలను అమలను వెనక్కి తీసుకోకపోతే ప్రజలందరినీ సమీకరించి ఉద్యమాన్ని మేడంతో ఉధృతం చేస్తామని తెలిపారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రైవేటు వారికి దారాదత్తం చేయాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేలా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రైవేటీకరణను నిలుపు చేయడానికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కారుమంచి అధ్యక్షా జరిగినది కార్యక్రమం పాల్గొన్నవారు సిపిఐ ప్రజాసంఘాల నాయకులు సురేంద్ర కుమార్ కారన్న గురుదాస్ రామాంజనేయులు కృష్ణ గిడ్డయ్య గౌడు రంగన్న జోలాపురం కాశి నెట్టికంటయ్య నాగరాజు అన్వేష్ పెద్దయ్య శివ ఎం కే సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు.

బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె

మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల లో గురువారం మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన మరియు పోటీలను నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి నీలం దేవరాజ్ పోటీలను ప్రారంభించి నిర్వహించడం జరిగింది.సైన్సు ఎగ్జిబిషన్లో మొత్తం 24 ప్రాజెక్టు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.విజేతలు గా వ్యక్తిగత విభాగంలో ప్రథమ స్థానం పెసర్లంక పాఠశాలకు చెందిన

సతీష్ యలవర్తి,

గ్రూపు విభాగంలో ప్రథమ స్థానం పెదపూడి పాఠశాలకు చెందిన

వై.జగదీష్ టీం,

ఐలవరం పాఠశాలకు చెందిన మోనేష్ టీం,

టీచర్ విభాగంలో తీయమరా ఉన్నత పాఠశాల కు చెందిన

ఉమామహేశ్వర రావు

విజేతలుగా గెలవడం జరిగిందనీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి మండల సైన్స్ కో ఆర్డినేటర్ అంబటి జాకబ్,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చందలూరి రామ కోటేశ్వర రావు, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.






# కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి రూపాయల చెక్ పంపిణి చేసిన సీపీ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : విధి నిర్వహణలో మరణించిన కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ కుటుంబానికి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో చెక్కు పంపిణీ చేశారు. అక్టోబర్ 18న సి.సి.ఎస్. పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎంపల్లి ప్రమోద్ విధి నిర్వాహణలో మరణించడంతో పోలీస్ సాలరీ ప్యాకేజ్ వర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సురెన్స్ క్లెయిమ్ రూపంలో కోటి రూపాయల చెక్కును సీపీ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ ఎంపల్లి ప్రమోద్ కుమార్ సతీమణి అయిన ప్రణితకి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంటు జనరల్ మేనేజర్ ( ఎస్.బి.ఐ ) సి.హెచ్.రవి కిరణ్ , రీజినల్ మేనేజర్ ( ఎస్.బి.ఐ ) కె. మహేశ్వర్, చీఫ్ మేనేజర్ ( ఎస్.బి.ఐ ) ఎన్.ఎన్.వి. సోమేశ్వర్ రావు , ఎస్.బి.ఐ గంగాస్థాన్ బ్రాంచ్ మేనేజర్ ఎన్. శ్రీవిధ్య , నిజామాబాద్ ఎ.సి.పి రాజా వెంకట్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

# ఉప్పరిగూడ ఉప సర్పంచ్‌కి శుభాకాంక్షల వెల్లువ.

**-5వ వార్డు సభ్యులుగా గెలుపొందిన ఎన్ను కావ్య వెంకట్ రెడ్డి ఉప సర్పంచ్ గా ఎన్నిక.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



ఉప్పరిగూడ ఉప సర్పంచ్ గా బిజెపి పార్టీ అభ్యర్థి కావ్య వెంకట్ రెడ్డి ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామ ఉప సర్పంచ్ గా బిజెపి పార్టీ 5వ వార్డు సభ్యులుగా గెలుపొందిన ఎన్ను కావ్య వెంకట్ రెడ్డిని ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు. ఉప్పరిగూడ నూతన గ్రామ ఉప సర్పంచ్ గా ఎన్ను కావ్య వెంకట్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా ఉప్పరిగూడ గ్రామ బిజెపి నాయకులు, ప్రజలు పెద్దఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.

# ఈ నెల 21న జాతీయ మెగా లోక్ అదాలత్‌ని సద్వినియోగ పరచుకోవాలి

**-.నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి: చాలా మంది ప్రజలన్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన , పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ మెగా లోక్ అదాలత్ నుకక్షిదారులు సద్వినియోగ పరచుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పిలుపునిచ్చారు. ఇందులో చిన్నచిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు ,సివిల్ డిస్ప్యూట్ వంటివివాదాలు మెగా లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈఅవకాశాన్ని వినియోగించుకుని న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువసమయంలో ముగించుకోవచ్చన్నారు. అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కాబట్టి , పక్షాలు పరస్పరఅంగీకారంతో సమస్యను పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.కోర్టు లో గల కేసులుత్వరగా పరిష్కారం చేసుకునే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య విజ్ఞప్తి చేశారు.

# ప్రజల సహకారంతోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

**- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లాలో గ్రామ పంచాయితీ ఎన్నికల షెడ్యూల్డు వెలువడిన నాటి నుండి డిసెంబర్ 17 వరకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కృషి చేసిన అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజలందరికి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య కృతజ్ఞతలు తెలిపారు. శాంతి భద్రతల కోసం కిందిస్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారుల వరకు ఎనలేనికృషి చేశారన్నారు. ప్రజలు, పోలీసు అధికారుల మధ్య సమన్వయంతోనే ఈ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి ఎంతో తోడ్పడటం జరిగిందని అన్నారు.

# డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన ఐదుగురికి జైలు శిక్షా

**- 12 మందికి భారీ జరిమానా**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 17 మందినీ ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం గురువారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట ట్రాఫిక్ ఎస్.ఐ వంశీ కృష్ణ హాజరుపరచగా 11 మందికి ఒక్కొక్కరికి 10,000/- చొప్పున 1,10,000/- ,ఒకరికి 15,000/- మొత్తంగా 1,25,000/- రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. మొహమ్మద్ సోఫియన్, బాథోడ్ నాగేష్,షేక్ ఇంతియాజ్, ఒడ్డే రాజు విజయ్ కుమార్ లకు వారం రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్.ఐ తెలిపారు.



# కంటి వైద్య శిబిరం కరపత్రాలు ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి. కోట్ల హర్షవర్ధన్ రెడ్డిని డాక్టర్ ఆదిమూలపు సతీష్ ను అభినందించిన జగన్.

కోడుమూరు

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో వైయస్ఆర్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి బాటలో రాజకీయాల్లో అడుగుపెట్టిన కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌గారిని పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి అభినందించారు. కంటికి చూపుకు భరోసా.. ప్రతి ఇంటికి వైద్యం అన్న నినాదంతో వైఎస్ జగన్ పుట్టిన రోజు కానుకగా డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఈ నెల 21వ తేదీన ప్రారంభించనున్న వినూత్న కార్యక్రమం పోస్టర్, కరపత్రాలను గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ ఆవిష్కరించారు వారితో పాటు జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోట్ల హర్షవర్ధన్ రెడ్డిగారిని, డాక్టర్ ఆదిమూలపు సతీష్ గారినీ సేవా దృక్పథాన్ని పార్టీ అధినేత అభినందించారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత సహకారం అందించాలన్న గొప్ప మనసును మెచ్చుకున్నారు. ఇందుకు సహకరిస్తూ..అన్ని విధాల ప్రోత్సహిస్తున్న కుడా మాజీ చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త, పార్టీ ఎస్ఈసీ సభ్యుడు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డిని కూడా వైయస్ జగన్ మోహన్ రెడ్డి అభినందించారు.

21వ తేదీ నుంచి కంటి వైద్యశిబిరాలు ప్రారంభం

కోడుమూరు నియోజకవర్గంలో ఏడాదంతా కంటి వైద్య పరీక్షలు చేసేందుకు వైయస్ జగన్ పుట్టిన రోజు డిసెంబర్ 21న గూడూరు పట్టణ నందు వాసవి కళ్యాణ మండపంలో ప్రారంభిస్తున్నారు. ప్రతి గ్రామంలో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అధినేత పుట్టినరోజును కేవలం వేడుకగా కాకుండా పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చే సేవగా మార్చడమే ఈ కార్యక్రమం ప్రత్యేకత. కోడుమూరు నియోజకవర్గంలో ఈ ఏడాది ప్రారంభమయ్యే ఈ కంటి వెలుగు కార్యక్రమం, వచ్చే ఏడాది జగనన్న పుట్టినరోజు నాటికి వేలాది మందికి చూపును తిరిగి అందించి. వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ప్రోత్సాహంతో..

జగనన్న పుట్టిన రోజునే కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్న డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆలోచనను కుడా మాజీ చైర్మన్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ప్రోత్సహించారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఏడాదంతా కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదిమూలపు సతీష్ గారి



నిర్ణయాన్ని అభినందించారు. ప్రతి గ్రామంలో ఈ శిబిరం ఏర్పాటు చేసి ప్రజలందరికీ దృష్టి లోపం లేకుండా వైద్యసేవలు అందించాలని గొప్ప సంకల్పంతో ముందుకు రావడం శుభపరిణామమని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు డిసెంబర్ 21న ముహూర్తం ఖరారు చేయడం నిజంగా పండుగనే అన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన ఆరోగ్యశ్రీ పథకం దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. ఈ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఆయన స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన డాక్టర్ ఆదిమూలపు సతీష్ కూడా తన వంతుగా ప్రజలకు సేవా చేయాలని నిర్ణయించుకోవడం గొప్ప విషయం అన్నారు. తాను స్వతహాగా కంటి వైద్యుడు కావడంతో తన నియోజకవర్గంలో ఎవరూ కూడా దృష్టిలోపంతో బాధపడకూడదని భావించాడు. ఇదే ఆలోచనను రాజకీయ గురువుగా సంతోషిస్తున్నానని, మేమిద్దం ఇలాంటి సేవా కార్యక్రమాలతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తామని, ఇలాంటి అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, డాక్టర్ ఆదిమూలపు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు

# కార్మికుల పైన ఉక్కు పాదం మోపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు-సిఐటియు....

**సివిల్ సప్లై అద్దె గోడౌన్ల స్థానంలో సొంత గోడౌన్లను నిర్మించాలి. సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర....**

**సివిల్ సప్లై హమాలీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాలు వెంకటేశ్వర్ రెడ్డి...**

పత్తికొండ

పత్తికొండ:సివిల్ సప్లై అద్దె గోడౌన్ల స్థానంలో ప్రభుత్వ గోడౌన్లను ఏర్పాటు చేయాలని సివిల్ సప్లై హమాలీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సివిల్ సప్లై హమాలీలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని గురువారం సిపిఎం పార్టీ కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు సిఐటియు సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్షులు డి గోపాల్ అధ్యక్షతన వహించగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరసన్న, మాట్లాడుతూ సివిల్ సప్లై అద్దెగూడెంల స్థానంలో ప్రభుత్వ గోడౌన్లను ఏర్పాటు చేయాలని అద్దెగూడెంలవల్ల హమాలీలు అనేక ఇబ్బందులకు గురవుతూ అనారోగ్య పరిస్థితులకు లోనవుతున్నారని సివిల్ సప్లై హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఆరోగ్య భీమారం కూడా కల్పించి సివిల్ సప్లై కూడా హమాలీల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పైన కర్షకుల పైన ఉక్కు పాదం మోపడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామన్నారు. కేంద్రం కనుసన్నలలో రాష్ట్రం నడవడం ఎంతవరకు సమంజసమని ఆంధ్ర రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజానీకాన్ని కార్మిక వర్గాన్ని రాష్ట్ర అధికార పార్టీ పెద్దలు కేంద్రానికి బానిసలుగా చేస్తున్నారని వారన్నారు. ఉదాహరణకు కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లే ఇందుకు నిదర్శనమని 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను కార్మిక వర్గంపై రుద్దడం దానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం కార్మిక కర్షకుల గుండెల్లో గుణపం దించడం లాంటిదేనన్నారు. వెంటనే సివిల్ సప్లై అద్దెంగూడెంల స్థానంలో ప్రభుత్వ గోడౌన్లను ఏర్పాటు




చేసే విధంగా చర్యలు చేపట్టకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై గోడౌన్ అమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్ర, చిన్న హుస్సేన్, ఆచారి, పెద్ద హుస్సేన్, లచ్చి, పరమేష్, హమాలీ వర్కర్ సీనియర్ నాయకులు ఉరుకుందు, పులి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుజ్జులు, డివైఎఫ్ఐ తాలూకా ఉపాధ్యక్షులు డి అల్లిపిర, తదితరులు పాల్గొన్నారు.



# క్రీస్తు బోధనలు ఆచరణీయం... -అనూ రాధ

బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె

ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజాన్ని తోడ్పడాలని గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరవుతు అనురాధ అన్నారు.

గురువారం చుండూరు మండలం మండూరు గ్రామంలో శ్రీ అరవింద సేవా సమితి అధ్యక్షుడు ముందంగి ప్రభుదాస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనూ రాధ మాట్లాడుతూ శ్రీ అరవింద సేవా సమితి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించి పేదలకు నిత్యావసరాలు తదితర సామాన్లు అందించడం అభినందనీయమని ఆమె అన్నారు.ఈ సందర్భంగా వంద మంది మహిళలకు చీరలు,వందమందికి బియ్యం,మరో వంద మందికి రగ్గులు అనురాధ చేతుల మీదుగా అందించారు. అనంతరం 400 మందికి భోజన ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్నంగి హైజాక్ ట్రస్టు నిర్వాహకులు మున్నంగి క్రాంతి, జనసేన నాయకులు కే విజయ్,నియోజకవర్గ నాయకులు సోమరావుతు బ్రహ్మం, మరియు జనసేన నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పత్తికొండ ప్రజల తాగునీటి సమస్యను తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**-పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు....**

పత్తికొండ

పత్తికొండ:గతంలో పత్తికొండ పట్టణం త్రాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులను చూసి. నేడు పత్తికొండ ప్రజల తాగునీటి ఇబ్బంది కలగకుండా రోజు మార్చి రోజు ప్రతి ఇంటికి త్రాగునీరు వచ్చే విధంగా కూటమి ప్రభుత్వం కొత్తపల్లి రిజర్వాయర్ నుండి మూడు కోట్లతో జలజీవన్ మిషన్ కింద పత్తికొండ పట్టణానికి త్రాగునీరు పథకాన్ని ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.

పత్తికొండ మండలం కొత్తపల్లి రిజర్వాయర్ దగ్గర నుండి పైప్లైన్ ద్వారా పత్తికొండ పట్టణానికి తాగునీటి నివారణ కోసం మూడు కోట్ల రూపాయలతో తాగునీటి పథకాన్ని బటన్ నొక్కి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ పత్తికొండ పట్టణ ప్రజలు ఇబ్బందులు పడకుండా త్రాగునీటి సౌకర్యం కల్పించింది కూటమి ప్రభుత్వం అని తెలియజేశారు. గతంలో 2014 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కొత్తపల్లి దగ్గర ఫిల్టర్ బెడ్లు ను ఏర్పాటు చేసింది.కానీ వాటిని గత ప్రభుత్వం వాటిని మార్చకుండా కనీసం ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని సర్వీస్ కూడా చేయించకుండా అలాగే నీటిని కొలయాలకుల వదిలారు, దానివలన ప్రజలు అనారోగ్యాలకు గురి కావడం జరిగింది అన్నారు. అలాగే ఎన్నో ఏళ్ల నుండి ఆయకట్టుని వదిలేసిన రైతులు నేడు ఆయకట్టలను సాగు చేసుకుంటున్నారు. దీనికి కూటమి ప్రభుత్వం చెరువులను నింపడంతో గ్రౌండ్ వాటర్ పెరిగి బోర్లు ద్వారా మరియు చెరువు ఆయకట్టల ద్వారా రైతులు పంటలను సాగు చేసుకుంటున్నారని అందుకు కూటమి ప్రభుత్వం కృషి



అని అన్నారు. అలాగే పత్తికొండ ప్రజలకు త్వరలో కుటుంబంతో ఆహ్లాదకరంగా గడిపేందుకు పార్కులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము దీపిక,కూటమి నాయకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



రేపల్లె

భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పల్స్ పోలియో కార్యక్రమం గురించి శిక్షణ కార్యక్రమం ను గురువారం నిర్వహించారు. కార్యక్రమమునకు ఏఎన్ఎంలు,ఎంఎల్ హెచ్ పి లు,ఏ డబ్ల్యూ, ఆశ కార్యకర్తలు హాజ రయ్యారు.ఈనెల 21 వ తేదీన నిర్వహించబడు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంకు సంబంధించి వెల్లటూరు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.పల్స్ పోలియో కార్యక్రమమునకు సంబంధించిన నినాదాలు చేస్తూ వెల్లటూరు బస్టాండ్ సెంటర్ నందు మానవహారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ అబ్రహం లింకన్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఆదివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో రహిత భారతదేశం ను ఏర్పాటు చేయుటకు ప్రజలందరూ సహకరించవలసిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ చైతన్య మరియు వైద్యులు ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# 1000 మంది పేదలకు అన్నదానం..

తిరుపతి, డిసెంబర్ 18:

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నేత జేబీ శ్రీనివాస్ పుట్టినరోజు పురస్కరించుకొని గురువారం రుయా ఆసుపత్రి వద్ద శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 1000 మంది పేదలకు, రోగులకు అన్నదానం చేశారు. జేబీ శ్రీనివాస్ పుట్టినరోజును పురస్కరించుకొని ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని శ్రీ తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్ తెలిపారు. జేబీ శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందమయంగా జీవితాన్ని గడపాలని, భవిష్యత్తులో రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని వెంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శాప్ చైర్మన్ రవి నాయుడు, తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీ కృష్ణారెడ్డి,నైనార్ మహేష్ యాదవ్, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తోట వాసుదేవ్ రాయల్, చేతులమీదుగా ప్రారంభించారు. అంతకుముందు జేబి శ్రీనివాస్ పేరిట భారీ కేకును కట్ చేసి రోగులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో యం.రఘురామ్, సుబ్బు యాదవ్,ఎస్ వి యం శ్రీధర్, ఎయిర్ టెల్ విజయ్, ఆముదాల వెంకటేష్,రూపేష్, రంజిత్, శంకర్ యాదవ్ లు పాల్గొన్నారు.



# ఘనంగా టిడిపి సీనియర్ నేత జేబీ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు...

**- నగరంలో పలుచోట్ల అన్నదాన, సామాజిక సేవ కార్యక్రమాలు..**

**- శుభాకాంక్షలు తెలిపేందుకు క్యూ కట్టిన కూటమి నాయకులు, స్నేహితులు, అభిమానులు..**

తిరుపతి, డిసెంబర్ 18:
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జేబీ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు గురువారం తిరుపతిలో ఘనంగా జరిగాయి. ఆయన బర్త్డేని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు బిజెపి జనసేన నాయకులు, అధికారులు, స్నేహితులు, జేబీ యువసేన సభ్యులు జేబీ శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు ఉదయము నుంచి సాయంత్రం వరకు క్యూ కట్టారు. కపిల తీర్థం సమీపంలోని జేబీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఆయన స్నేహితులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును ఏర్పాటుచేసి జేబీ శ్రీనివాస్ చేతుల మీదుగా కట్ చేసి పంచిపెట్టారు. జేబీ యువసేన నాయకులు, అభిమానులు పలు సామాజిక సేవా కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ్ రాయల్, తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దంపూరి భాస్కర్ యాదవ్, టీటీడీ రిటైర్డ్ డిప్యూటీ ఈవో చిన్నంగారి రమణ, ఊకా విజయ కుమార్, యం. రఘురామ్, జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి, జనసేన నాయకులు సుభాషిని, కిరణ్ రాయల్, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ మునిరామయ్య, శ్రీధర్, కార్పొరేటర్



అన్నా అనిత యాదవ్, ఎయిర్టెల్ విజయ్, తెలుగుదేశం పార్టీ నాయకులు గెంజి సుధాకర్ రెడ్డి, శరత్ చౌదరి, దుష్యంత్, ఆటోనగర్ చల్లా, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయన స్నేహితులు స్నేహితులు, జేబీ యువసేన సభ్యులు ఉన్నారు.

# పరీక్షా ఫలితాలలో విద్యార్థిని విద్యార్థులు మంచి మెరిట్‌ను సాధించండి..

**-డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల..**

వెలిగండ్ల, : జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌసియా బేగం అధ్యక్షతన విద్యార్థులకు విద్య –పరిజ్ఞానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల.కాశిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనటం జరిగినది. తదుపరి విద్యార్థులను ఉద్దేశించి చైర్మన్ శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకొని పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. త్వరలో జరగబోవు 10 వ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు ఉపాధ్యాయులకు, మరియుతల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, తో పాటు ఎంఈఓ లు దాస్ ప్రసాద్, దేవిరెడ్డి. రామిరెడ్డి మండల టిడిపి అధ్యక్షులు కేలం. ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరామయ్య పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# మండల సమీక్ష సమావేశం పాల్గొన్న జిల్లా పంచాయతీ అధికారులు డివిజన్ అధికారులు

కోడుమూరు డిసెంబర్ 18 సి.బెళగల్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయము నందు సమావేశ భవనంలో డివిజనల్అభివృద్ధి అధికారి జి వి రమణా రెడ్డి మరియు డివిజనల్ పంచాయతీ అధికారి టి. లక్ష్మి సమీక్ష సమావేశము నిర్వహించారు. సమావేశము నందు ఇంటి పన్నులు వసూలు, పి ఆర్ వన్ యాప్, మరియు జి ఎస్ డబ్ల్యూ ఎస్ అంశముల పై సమీక్షించినారు.

ఈ కార్యక్రమములో మండల అభివృద్ధి అధికారిణి యం.రాణెమ్మ డెప్యూటీ ఎంపీడీవో(జి ఎస్ డబ్ల్యూ ఎస్) షా షా వలి,ఇంచార్జి డెప్యూటీ ఎంపీడీవో యం. సైఫుల్లా బేగ్ మరియు పంచాయతీ అభివృద్ధి అధికారులు అందరు పాల్గున్నారు. అనంతరం మండలంలో స్వచ్ఛ్ ఆంధ్ర- స్వర్ణాంధ్రలో భాగంగా కంపదహాల్, గొల్లల దొడ్డి గ్రామ పంచాయతీలకు



మూడు చొప్పున కొత్తగా చెత్త తోపుడు బండ్లను ఎంపీడీవో రాణమ్మ, డిప్యూటీ ఎంపీడీవో షాషావలి, డి ఎల్ డి ఓ రమణ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి టి లక్ష్మి ఇన్చార్జి ఎంపీడీవో షేక్షావలి పంచాయతి కార్యదర్శులకు పంపిణీ చేశారు.



# అంగన్వాడీ టీచర్లకు. 5జి ఫోన్ల పంపిణీ

కడియం
మండల కేంద్రమైన కడియం గ్రామంలో. అంగన్వాడీ టీచర్లకు. 5జి స్మార్ట్ ఫోన్లు ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ అందజేశారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ. అంగన్వాడి టీచర్లు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు ముఖ్యంగా పోషకాహార లోపం తగ్గించడాన్ని లక్ష్యంగా చేసుకొని. 5జి స్మార్ట్ ఫోన్లు అందజేస్తుందని పేర్కొన్నారు ఈ స్మార్ట్ పోన్ల ద్వారా అంగన్వాడి టీచర్లు. ఫీల్డ్ స్థాయిలో నివేదికలను వేగంగా పంపించగలరని కోసం ట్రాకర్ డిజిటల్ సమ్మర్ యాప్ ల సహాయంతో పిల్లల ఆరోగ్య సమాచారం పోషకాహారం స్థితిని సులభంగా నమోదు చేసి మరింత మెరుగుపడి ప్రజలకు అంతే సేవల. నాణ్యత. పెరుగుతుందనితెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోసిగంటి సత్యవతి. అంగన్వాడి సూపర్వైజర్. శిరీష. తదితరులు పాల్గొన్నారు



# సన్సద్ ఖేలో క్రీడలలో చైతన్య నగర్ విద్యార్థుల విజయం

కడియం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో
కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సన్సద్ ఖేలో క్రీడలలో చైతన్య నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్ విభాగంలో మండల స్థాయి టీములకు ఎంపిక కాపడ్డారు. ఈ సందర్భంగా కడియం మండలం, మాధవరాయుడుపాలెం గ్రామ చైతన్య నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని మధిర వెంకట కృష్ణ కామేశ్వరి మాట్లాడుతూ 16,17 వ తేదీలలో జరిగిన కబడ్డీ క్రీడలో యజ్జల వీర వెంకట విజయ వర్ధన్, కుమ్మరి వసంత వర్మ మరియు వాలీబాల్ విభాగంలో కోటికలపూడి విజయదుర్గ లక్ష్మీనారాయణ, బత్తిన వీరేంద్రలు ప్రతిభను చూపి ఆయా విభాగాలలో మండల స్థాయి టీం లకు ఎంపిక కాబడ్డారన్నారు. అలాగే వీరు డిసెంబర్ 19, 20వ తేదీలలో రాజమండ్రి లోని కందుకూరి వీరేశలింగం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే జిల్లాస్థాయి పోటీలకు కడియం మండలం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు విజేతలు గా తిరిగి రావాలని కోరుకుంటూ, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్ నాయుడు మరియు ప్రధానోపాధ్యాయిని మాధవ రాయుడు పాలెం సర్పంచ్ చంటి, ఇన్చార్జి హెడ్మాస్టర్ గండి స్వామి ప్రసాద్,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ , స్థానిక నాయకులు వారిని అభినందించారు




# సంఘ సేవకులు..రచయిత సీతారామ మూర్తికి పలువురిఘన నివాళి

కావలి.
రచయిత,సమాజ సేవకులు రోటేరియన్ బులుసు సీతారామ మూర్తి మృతి రచనా వ్యాసంగం కుసామాజిక సేవకుతీరని లోటుని, పలువురు ఘనంగా నివాళులు అర్పించారు.1944లో ఏప్రిల్ 17న బులుసువేంకట రమణయ్య -కమల్ దంపతులకు జన్మించిన మూర్తి 1963 మద్రాసు క్రైస్తవ కళాశాల లో సైన్స్ గ్రాడ్యుయేషన్ చేస్తూ తెలుగు విద్యార్థుల్లో ప్రప్రథముడిగా బహుమతినందుకున్నారు.చెన్నై ఆంధ్రపత్రిక లో సర్క్యులేషన్ విభాగంలోపనిచేస్తూ యల్ ఐ సి లో ఉద్యోగం పొందారు.సాహిత్య పరంగా “అరిచేంద్రుడు”“కథానిక 12 ఈ బుక్ లు అలరించాయి.
: చంద్రభాను పిల్లల పత్రికలో “గగన విహారం” కథానిక 1960 లో ఆనందవాణి దీపావళి సంపుటిలో చారిత్రక కథానిక “సింహగఢ్ కోట”ఆంధ్ర పత్రిక లో కథానికలు ప్రచురితానికి నోచుకున్నాయి.2020 నుండి వచన కవితలు,ముత్యాల సరాలు, నానీలు,సమ్మోహనాలు, పంచపదులు1200 కి పైగా రచించారు.మహిళల భద్రత %-% స్వీయ రక్షణ 120 పుటలతో ముద్రితం కు సిద్ధంగా ఉంది.పలు రచనలకుఎన్నో బహుమతులు ప్రశంసాపత్రాలు మూర్తి అందుకున్నారు.ఈ క్రమంలో
అనేక ప్రత్యక్ష, అంతర్జాల సాహిత్య సమావేశాల్లో 15 పరిశోధన పత్రాలు సమర్పించారు.అదేవిధంగా రోటరీ క్లబ్ సభ్యులుగా రెండున్నర దశాబ్దాల పాటు పలుసేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు.వృద్ధులకుఉచిత నేత్ర శస్త్ర చికిత్సా శిబిరాలలో కీలక పాత్ర పోషించారు.రోటరీ ఫౌండేషన్,న్యూ ఢిల్లీకి 30ఏళ్లలో సుమారు రు.యస్. 8,000 డాలర్లు విరాళాలు ఇచ్చిన ఘనత మూర్తి దే అని,ఆయన లేని లోటు రోటరీ సేవా రంగానికి భర్తీ చేయలేరని దాని రోటరీ గవర్నర్ డాక్టర్ మాధవరెడ్డి పేర్కొన్నారు. ఆయన సతీమణి చివుకుల శోభా రాణి కావలి మున్సిపల్ హైస్కూల్ లో ఉత్తమ ఉపాధ్యాయిని గా సేవలు అందించి అందరి ప్రశంసలు అందుకున్నారు.
కుమారుడు ప్రశాంత్ హైదరాబాద్ లో పెద్ద కుమార్తె సునీత యేలేశ్వరపు,అల్లుడు డా. చంద్రశేఖర్ బోస్టన్ లో అసోసియేట్ ప్రొఫెసర్ గా




చిన్న కుమార్తె అనిత గొర్తి, అల్లుడు శ్రీనివాస్ అమెరికా లో హార్డ్ వేర్ ఇంజినీర్ గా ఉంటూ సీతారామమూర్తి సాహితీ,సేవా ఆశయాల సాధనకు తమవంతు సహకారం అందిస్తున్నారు.రోటరీ సభ్యులు,సాహితీ ప్రియులు సీతారామ మూర్తి కి ఘన నివాళులర్పించారు.

# గ్రంథాలయము తనిఖీ కార్యదర్శి జీవి శివారెడ్డి

కందుకూరు, శాఖ గ్రంథాలయం ప్రకాశం జిల్లా గ్రంథాలయం సంస్థ కార్య దర్శి జి.వి.శివారెడ్డి గురువారం గ్రంథాలయంను వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు .పాఠకులను సభ్యత్వాలను పెంచుట ,గ్రంథాలయ సెస్ బకాయిలను వసూలు చేయుటకు కృషి చేయవలసినదిగా సూచించారు



# దాసరి రమాదేవి నేత్రదానం

కావలి,
కావలి పట్టణం,వెంగళరావు నగర్ కు చెందిన దాసరిరమాదేవి (72) గురువారం తెల్లవారుజామున మరణించారు.ఆమె కోరిక మేరకు కుమారుడు దాసరి కిషోర్, అల్లుడు నందకిషోర్ లు రెడ్ క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యుడు కలికి శ్రీహరిరెడ్డికిసమాచారమిచ్చి, ఆమె నేత్రాలను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి దానం చేశారు.ఆమె నేత్రాలను కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ సేకరించారు.ఈ సందర్భంగా ఆమె కుమారుడు దాసరి కిషోర్ మాట్లాడుతూ, తమ తల్లి రమాదేవి సామాజిక, సేవా కార్యక్రమాలకు ఆర్థికంగా, హార్దికంగా ప్రోత్సాహం ఇచ్చేదని, రక్త నేత్ర దానాలపై అవగాహన కలిగి ఉండేదని, ఆమె ప్రోత్సాహంతో పలుసార్లు రక్తదానం చేయడంతో పాటు, నెల్లూరులో శిబిరాలు కూడా నిర్వహించామని పేర్కొన్నారు. కావలిలో రెడ్ క్రాస్ ప్రారంభించబోయే ఐ బ్యాంకుకు తమ సహకారం అందిస్తామని అన్నారు.నేత్రదాత కుటుంబసభ్యులకు రెడ్ క్రాస్ బాధ్యులు అలహరి శ్రీనివాసరావు ( ఇంజనీర్ ), సామాజిక కార్యకర్త దిరశాల శివశంకర్ రెడ్డి అభినందనలు తెలిపారు.ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 155వ నేత్రదానమని కలికి శ్రీహరి రెడ్డి తెలిపారు.



# మార్కాపురం జిల్లా ప్రకటనపై బుడ్డపల్లిలో సంబరాలు పాల్గొన్న కందుల రామిరెడ్డి

తర్లుపాడు
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడంపై పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో హర్షాతిరేకాలువ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో తర్లుపాడు మండలం బుడ్డపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నంద్యాల కాశయ్య ఆధ్వర్యంలో ఘనంగా కృతజ్ఞతా కార్యక్రమాన్నినిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాహాజరైనమార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలకాలంగాఈప్రాంతప్రజలుఎదురుచూస్తున్న జిల్లా కల నెరవేరిందని, దీనివల్ల వెనుకబడిన పశ్చిమ ప్రాంతం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం మార్కాపురం జిల్లా డిమాండ్‌ను నీరుగార్చిందని, వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సంబరాల్లో టిడిపి మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి,మాజీ ఎంపీపీ పులివేముల ఏసుదాసు,క్లస్టర్ ఇంచార్జీ పుచ్చనూతల గోపినాధ్ చౌదరి, టిడిపి ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, టిడిపి మండల నాయకులు ఈర్ల వెంకటయ్య, నంబుల లక్ష్మయ్య, కందుల చిట్టిబాబు, వెన్నా వెంకటరెడ్డి తో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాలతో జీవితం నాశనం

కావలి,
మాదకద్రవ్యాల సేవించినా, రవాణా లేదా వ్యాపారం చేసినా వారి జీవితంనాశనం అవుతుందని కావలి ఒకటవ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ యస్కె జమాల్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక వశిష్ఠ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్య వ్యతిరేక పక్షోత్సవాలలో భాగంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల కరెస్పాండంట్ సురేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యస్ఐ జమాల్ అహ్మద్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాలతో దొరికితే పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రముఖ వైద్యురాలు డాక్టర్ యస్వి లక్ష్మి నారాయణమ్మ మాట్లాడుతూ,సరదాగా మాదకద్రవ్యాల సేవించడం ప్రారంభిస్తే, అనారోగ్యంతో జీవత్సవంగామారుతారని,వారి వలన తల్లిదండ్రులు , బంధువులు సమాజంలో ప్రతిష్ఠను కోల్పోతారని అన్నారు. న్యాయవాది ఐ .సాయిప్రసాద్ మాట్లాడుతూ,మాదకద్రవ్యాలు సేవించేవారు,రవాణా మరియు వ్యాపారం చేసేవారిపై చట్టపరమైన శిక్షలను వివరించారు.జూనియర్ రెడ్ క్రాస్ అడ్వైసర్ బెజవాడ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, ప్రతీ విద్యాసంస్థలో గంజాయి మరియు డ్రగ్స్ కు వ్యతిరేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉదయభాస్కర్, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్లు పి సాయికుమార్, జి హరనాథ్, బి అభిసాగర్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.





# పిరమిడ్ ధ్యానం మందిరంలో అమృతోత్సవ కార్యక్రమం







పుల్కల్ (ప్రతినిధి)
బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ దివ్య మార్గదర్శకత్వంలో సంగారెడ్డి పి ఎస్ ఎస్ ఎం వారి ఆధ్వర్యంలోసంగారెడ్డి జిల్లా పులుకల్ మండల్ రాయపాడు గ్రామ శివారులో గల సాంబశివ పిరమిడ్ ధ్యానం మందిరంలో పిరమిడ్ మాస్టర్ కె.. జగదీష్ కుమార్ వారి ఆరవ అమృతోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జగదీష్ కుమార్ వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆయన చేసిన మంచి పనులు ధ్యాన ప్రచారం ఆత్మీయత అనుభవం తోటి వారితో సన్నిహిత సంబంధం కలిగిన వ్యక్తి అని గొప్ప మాస్టర్ అని అక్కడికి వచ్చినవారు తెలియచేశారు..అనంతరం జ్ఞానదాత బోధన్ సాయిలు మాస్టర్ వారి సారథ్యంలో ధ్యాన జ్ఞాన బోధన నిర్వహించడం జరిగింది మరియు సమూహిక ధ్యానం చేయించడం జరిగింది.అదునీక యుగములో ధ్యానం ప్రతి ఒక్కరికి అవసరమని అన్ని ఉన్న మానసిక ప్రశాంతత కరువైందని దానిని పొందె ఏకైక మార్గం ధ్యానమని ఎప్పుడు ఎక్కడైనా కూడా చేసుకోవచ్చు అని తెలియజేశారు. ధ్యానం వల్ల సంపూర్ణమైన ఆరోగ్యం, శాంతియుతంగా ఉంటారని దైనందిక జీవితంలో ఒక భాగం చేసుకోవాలని జ్ఞానదాత తెలియచేశారు.ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ ఎం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్ పెద్ద రెడ్డిపేట్. ప్రకాష్ రావు. బాల్ రెడ్డి. కమలమ్మ. సంతోషి మేడం. డాకూర్ మల్లన్న. నాగరాజు. ప్రత్యేక ఆకర్షణగా వట్పల్లి మండల కేంద్రంలో గల శాంతినికేతన్ విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు పాఠశాల సిబ్బంది మరియు మాస్టర్ జగదీష్ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిరమిడ్ జానులు పాల్గొనడం జరిగింది.

# విద్యతో పాటు క్రీడలలో రాణించాలి:

## -పి. ప్రావీణ్య , జిల్లా కలెక్టర్.



సంగారెడ్డి ,డిశంబర్18) :
క్రీడలు వ్యక్తిని ఉన్నతంగా తీర్చిదిద్దడమే కాకుండా, మానసిక–శారీరక ఒత్తిడిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం పటాన్చెరువు మండలం లోని ఇస్నాపూర్ తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ ( టి జి ఎస్ ఆర్ ఇ ఐ ఎస్ ) లో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గురుకుల పాఠశాలలో జాతీయ జెండాతో పాటు స్పోర్ట్స్ ఫ్లాగ్‌ను ఆవిష్కరించారు. క్రీడాకారులతో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు .రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి 11వ స్పోర్ట్స్ మీట్‌కు సంగారెడ్డి జిల్లా వేదిక కావడం ఎంతో సంతోషకరమన్నారు. నిత్యజీవితంలో ముఖ్యంగా అమ్మాయిలకు క్రీడలు, ఫిట్నెస్ అత్యంత అవసరమని తెలిపారు.పాఠశాల, కళాశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రీడల్లో ప్రావీణ్యం సాధించిన క్రీడాకారులు విద్య, ఉద్యోగాలు మాత్రమే కాకుండా జీవితంలో ఉన్నతంగా స్థిరపడేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. మూడు రోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు జిల్లాలో జరగడం హర్షించదగ్గ విషయం అన్నారు. క్రీడా పోటీల నియమ నిబంధనల ప్రకారం విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. క్రీడల ద్వారా అమ్మాయిలు శారీరక–మానసిక దృఢత్వాన్ని పొందించుకోవచ్చన్నార తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి, క్రీడాశాఖలు అన్ని క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు.క్రీడల్లో గెలుపుతో వచ్చే పతకాలు మాత్రమే గొప్పవి కాదని, క్రీడల్లో పాల్గొనడమే నిజమైన విజయమని విద్యార్థులకు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులకు మూడు రోజుల పాటు జరిగే స్పోర్ట్స్ మీట్‌లో అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వివిధ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలను కళాశాలల్లో చదివే విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు 35 విభాగాలకు చెందిన నిష్ణాతులైన కోచులతో విద్యార్థులకు వారికి ఆసక్తి ఉన్న క్రీడలలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు . వాటిలో అర్హత గల పీఈటీలు, పీడీలు, వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి .
ఈ కార్యక్రమంలో గురుకుల కోఆర్డినేటర్ కల్పన, పటాన్చెరువు తహసీల్దార్ రంగారావు , అధికారులు, ప్రిన్సిపాళ్లు, పీఈటీలు, పీడీలు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి పల్లి సర్పంచ్ కు సన్మానించిన మాజీ సీడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్

## -సర్పంచులు గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి..



ఝరాసంగం)
జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం మండలంలోని పొట్టి పల్లి గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలో బి అర్ ఎస్ పార్టీ బలపరిచిన నాయకులు శ్యామల మొగులయ్య సర్పంచ్ గా విజయం సాధించగా సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన జహీరాబాద్ నియోజకవర్గం సీనియర్ నాయకులు మాజీ సి డి సి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్.ఈ సందర్భంగా మాట్లాడుతూ... రెండవ విడత స్థానిక ఎన్నికల్లో నూతనంగా విజయం సాధించిన సర్పంచులు గ్రామములో వీధిలైట్లు, శానిటేషన్, గ్రామస్తులకు త్రాగునీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. గెలిచిన బి అర్ ఎస్ సర్పంచులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సర్పంచులు బాధ్యతగా పనిచేస్తూ గ్రామస్తుల మన్నలను పొందాలి అన్నారు. సేవాగుణంతో పని చేసే వారికి ప్రజల గుర్తింపు ఉంటుంది అని గుర్తు చేశారు. పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరు నా కుటుంబ సభ్యులేనని, గ్రామ పాలనలో వారందరి సేవ వెలకట్టలేనిదని, మీతో పాటు నేను గ్రామాల ప్రగతి లక్ష్యంగా నిరంతరం పని చేస్తాము అన్నారు. ఓటమి పాలైన బి అర్ ఎస్ నాయకులు ఎవ్వరూ అధైర్యపడవద్దని వారందరూ సమయాభావంతో ఉండి గ్రామాల్లో మరింత సేవ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ సిద్దన్న పాటిల్, సర్పంచ్ శ్యామల మొగులయ్య, ఉప సర్పంచ్ జనార్దన్, మాణిక్ పస్తాపూర్ రాములు శేరి బసవరాజ్ శివకుమార్ పాండు విష్ణు సునీల్,పూలెందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉప సర్పంచ్ గా ఎన్నికైన ప్రవీణ్ కుమార్

## పూలమాల శాలువ తో అభినందించిన కాలనీ వాసులు

నాగల్ గిద్ద/వల్లూర్)
16ఓట్లతో విజయ దుందుభి మోగించిన వల్లూరు సర్పంచ్ శంషాద్ బేగం షాకీర్ ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్ నాగల్ గిద్ద మండల పరిధిలోని వల్లూర్ సర్పంచ్ శంషాద్ బేగం షాకీర్ 16 ఓట్లతో విజయం సాధించారు. ఉప సర్పంచ్ కైవసం చేసుకున్న సందర్భంలో తోటి స్నేహితులు సంతోషం వ్యక్తం చేశారు పెన్ గన్ క్షణ క్షణం ప్రతిక్షణం జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్ వర్డ్ మెంబర్ గా అత్యధిక మెజారిటీతో గెలుపొంది ఉప సర్పంచ్ అయినారు.

# ఆదవరం అటవీ పరిధిలో 6ఎర్రచందనం దుంగలు స్వాధీనంఒక స్మగ్లర్

శ్రీకాళహస్తి మండలం ఆదవరం అటవీ పరిధిలో ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఒక స్మగ్లరును టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి ఒక ద్విచక్రవాహనాన్ని సీజ్ చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో. ఏఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఎఆర్ఎస్ఐ కే.మహేశ్వర నాయుడు టీమ్ స్థానిక ఎఫ్బీఓ పి. దామోదరరావుతో కలసి చెల్లూరు డ్యాం నుంచి కూంబింగ్ చేపట్టారు. వీరు ఆదవరం అటవీ ప్రాంతంలోని తీర్థాలపాల కోన వద్దకు చేరుకోగా, అక్కడ కొంత మంది వ్యక్తులు గుమికూడి కనిపించారు. వారిని సమీపించి చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, వారు టాస్క్ ఫోర్సు పోలీసులను చూసి పారిపోసాగారు. అయితే పోలీసులు ఒకరిని పట్టుకోగలిగారు. అతనిని కర్నాటకకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆ పరిసరాల్లో వెతకగా ఆరు ఎర్రచందనం దుంగలు, ఆ వ్యక్తి ఉపయోగించిన ద్విచక్ర వాహనం కనిపించాయి. వాటిని స్వాధీనం చేసుకుని, పట్టుబడిన వ్యక్తితో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన వ్యక్తిని డీఎస్పీ వీ. శ్రీనివాసరెడ్డి, ఎసీఎఫ్ జె.శ్రీనివాస్ విచారించారు. ఎస్ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 10 వర్డ్ మెంబర్ కు సన్మానించిన వై.పండరి



నాగల్ గిద్ద
నాగల్ గిద్ధ మండల పరిధిలోని ఔదత్ పూర్ గ్రామంలో సర్పంచ్, వార్డ్ మెంబర్ ఎన్నికల్లో 10 వర్డ్ జనరల్ వుమెన్ ఉంటే వై. పండరి స్వతంత్ర అభ్యర్థి గా ఎస్సీ మహిళా భూతాలే అక్షిత ను నిలబెట్టి 16 ఓట్ల మెజారిటీతో గెలిపించుకున్నారు.10 వర్డ్ మెంబర్ గా పోటీ చేసే 16 ఓట్లతో మెజారిటీతో విజయం సాధించిన భూతాలే అక్షిత 10 వర్డ్ ఓటర్ సభ్యులకు , అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.పండరి కి హృదయ పూర్వక నమస్కారములు తెలిపారు.10 వర్డ్ మెంబర్ గా పోటీ చేసి 16 ఓట్ల మెజారిటీతో విజయ దుందుభి మోగించిన భూతాలే అక్షిత ను శాలువాతో ఘనంగా సన్మానం చేసిన అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. పండరి ఈ కార్యక్రమంలో వై. విమల,వై. సురేష్, లలిత,బి.నరసమ్మ, బి. పద్మ బి. సునీత , బి ఓంకార్ ,బి అమర్,బి. పవన్ తదితరులు పాల్గొన్నారు.

# యువత నుండి అధిక వడ్డీ వసూలు చేసే దళారులపై ప్రభుత్వం చర్య తీసుకోవాలి

## - న్యాయవాది నాథన్ డ్యాని



జహీరాబాద్
విచ్చలవిడిగా వ్యసనాలకు అలవాటు పడిన యువత అతి పిన్న వయస్సులో ఇంటర్ ఆ పై డిగ్రీ చదువుతున్న కాలేజీ యువత తన స్వాకీయ ఆశలకు అలవాట్లకు బానిసలుగా మారి సమాజంలో ఉన్న ఫైనాన్స్ వ్యాపారాలు చేసే కొందరు దళారుల దగ్గర నుండి అధికమైన వడ్డీలకు డబ్బులు తీసుకుంటూ అల్లరి చేష్టలతో చట్టానికి వ్యతిరేకంగా ఉండే క్రియల్లో కార్యకలాపాలలో అలవాటుపడుతూ తమ జీవితాన్ని పాడుచేసుకుంటున్నారు తద్వార అందువల్ల ఏర్పడ్డ భారం తో యువత వారి కుటుంబాలు నలుగుతున్న విషయం మీకు తెలియచేస్తున్నాను. అసలు డబ్బుల పై 10%, 20%, 30% వడ్డీ రూపం లో కొందరు దళారులు యువతకు డబ్బుల ఆశను చూపుతూ యువత నుండి షురూటి గా వారి ఫోన్స్ లేదా వాహనాలు లేదా బంగారం లేదా భూమి నీ దళారులు వారి యొద్ద పెట్టుకొని యువతను సమాజం లో తప్పుడు క్రియలకు కార్యాకలాపాలకు సహకరించే విధంగా నేటి దినాలలో జరుగుతున్న విషయం ప్రతి ఒక్కరికి తెల్సిన ఎవ్వరు ఇట్టి చెడు సంప్రదాయాన్ని ప్రశ్నించకపోవడం చాలా బాధాకరం. ఇలా ఈ విధంగా అధిక వడ్డీలతో అమాయకపు యువతకు వారి ఆశలకోసం యువతను ఎరగా వేస్తూ వారి తో చెడు చేయుటకు సమాజాని బ్రస్తుపట్టించే సాంప్రదాయని ప్రోత్సహిస్తూ చట్టానికి వ్యతిరేకంగా కార్యకలాపాలను ఆర్థికంగా ప్రోత్సహిస్తున్న ఈ ఫైనాన్సర్స్ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఇలాంటి దళారుల పై నిఘాపెట్టి చట్టపరమైన చర్య కఠినంగా తీసుకొని యువతను కాపాడుతూ సమాజానికి శాంతిని అందిస్తూ మంచి సంస్కారాన్ని అధికారులు ప్రోత్సహించాలని నారాయణఖేడ్ న్యాయవాది నాథన్ డానీ సామాజిక మాధ్యమం ద్వారా అధికారులను కోరడం జరిగినది.

## 3వ వార్డ్ ప్రజలకు కృతజ్ఞతలు- వార్డ్ మెంబెర్. బండారి ఎల్లం



నిజాంపేట్
నిజాంపేట్ మండల కేంద్రములో, 3వ వార్డ్ మెంబర్ గ బండారి ఎల్లం గెలుపొందడం జరిగింది, దీనికి కారణమైన మూడవ వార్డ్ మెంబర్స్ అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలపడం జరిగింది అంతేకాక మూడవ వార్డులో ఉన్న సమస్యల కోసం, అహర్నిశలు కృశి చేసి కచ్చితంగా ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తానని తెలియజేయడం జరిగింది...

# ముప్పారం సర్పంచ్ ఘన విజయం పట్ల మంత్రి వివేక్ వెంకటస్వామి హర్షం



ఉమ్మడి వరంగల్ జిల్లా డిసెంబర్ 18
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గుంటుపల్లి వెనుక వెంకట్ సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హర్షం వ్యక్తం చేశారు. ముప్పారం గ్రామ అభివృద్ధికి తన విశాఖ ఇండస్ట్రీస్ ద్వారా సిఎస్ఐఆర్ నిధులు ఇప్పించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముప్పారం గ్రామ ప్రజల తరఫున మంత్రి వివేక్ వెంకటస్వామికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ముప్పారం ముదిరాజ్ బిడ్డలకు భరోసా

## -ముప్పారం సర్పంచ్ రేణుక వెంకట్



ఉమ్మడి వరంగల్ జిల్లా డిసెంబర్ 18
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామానికి చెందిన ముదిరాజ్ బిడ్డలు, మత్స్యకార కుటుంబాల సమస్యలపై ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెరువుల పరిరక్షణ, ముదిరాజ్ బిడ్డల సంక్షేమం, మత్స్యకారులకు అవసరమైన పనిముట్లు అందజేయడం, నాలుగు చక్రాల వాహనం సహా ద్విచక్ర వాహనాలు మంజూరు చేయడంపై సానుకూల హామీ ఇచ్చారు. ముప్పారం గ్రామ ముదిరాజ్ బిడ్డల పక్షాన చైర్మన్ మెట్టు సాయి కుమార్ గారికి ముప్పారం సర్పంచ్ గుంటుపల్లి రేణుక వెంకట్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

